క్లుప్తంగా

అనాథలకు దుప్పట్ల పంపిణీ


దుప్పట్ల పంపిణీ చేస్తున్న సంస్థ ప్రతినిధులు

కొండపి: మండలంలోని కట్టవారిపాలెంలో మన ఊరి ఆరోగ్యవికాసం సంస్థ ఆధ్వర్యంలో అనాథలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంస్థ వ్యవస్థాపకుడు ఎన్‌ఆర్‌ఐ ధర్మవరపు ప్రసాద్ పాల్గొని మాట్లాడారు. దుప్పట్ల పంపిణీకి ఆర్థికసాయం చేసిన చింతల వెంకయ్య కుమారుడు వెంకట అఖిల్‌ను ప్రత్యేకంగా అభినందించారు. సంస్థ కట్టా రవికుమార్, ప్రధాన కార్యదర్శి వీరమోసు మస్తాన్‌రావు, రాము, మామిళ్లపల్లి అక్కారావు, బెజవాడ బుజ్జి, బొడ్డపాటి నరసింహారావు, బక్కమంతుల వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

రీసర్వే పైలెట్ ప్రాజెక్టుగా వీఆర్‌కోట ఎంపిక


వీఆర్ కోటలో ర్యాలీ నిర్వహిస్తున్న రెవెన్యూ అధికారులు

లింగసముద్రం: రీసర్వే పైలెట్ ప్రాజెక్టుగా వీఆర్‌కోట గ్రామాన్ని ఎంపిక చేసినట్లు తహసీల్దార్ సీతామహాలక్ష్మి తెలిపారు. బుధవారం గ్రామంలో రెవెన్యూ అధికారులతో కలిసి ర్యాలీ నిర్వహించిరు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ రీసర్వే కొన్ని గ్రామాల్లోనే జరిగిందని, మిగిలిన గ్రామాల్లో త్వరలో రీ సర్వే తేదీలను ప్రకటించి సర్వేయర్లతో రీసర్వే నిర్వహిహించిన అనంతరం రైతులకు నూతనంగా పాస్‌పుస్తకాలను ఇస్తామన్నారు. రీసర్వే జరిగే సమయంలో రైతులు అధికారులకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మోటార్లను పరిశీలించిన ఎమ్మెల్యే


రాళ్లపాడు కుడి కాలువ తూమును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

లింగసముద్రం: రాళ్లపాడు ప్రాజెక్టు కుడి కాలువ తూము వద్ద ఏర్పాటు చేసిన మోటార్లను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా తూమువద్ద ఎన్ని మోటార్లు ఏర్పాటు చేశారు, ఎన్ని క్యూసెక్కుల నీరు కాలువకు వెళుతుందని డీఈ వెంకటేశ్వర్లును అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ చివరి భూములకు నీరు చేరేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. కాలువకు ఎక్కడైనా అడ్డుకట్ట వేస్తే వాటిని తొలగించి నీరు దిగువకు వెళ్లేలా చూడాలన్నారు.

సీపీఐ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయండి


మాట్లాడుతున్న సీపీఐ నాయకులు

కందుకూరు: సీపీఐ శతాబ్ది ఉత్సవాల ప్రారంభ సభ కందుకూరులో గురువారం జరుగుతుందని పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పి.మాలకొండయ్య కోరారు. స్థానిక కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడారు. దేశ స్వాతంత్ర పోరాటం కీలక పాత్ర పోషించి, కార్మిక వర్గానికి అండగా నిలిచిన పార్టీ సీపీఐ అని, భూపోరాటాల ద్వారా లక్షలాది మంది పేదలకు భూములు అప్పగించారన్నారు. తెలంగాణ సాయుధ పోరాట ఉద్యమానికి నాయకత్వం వహించిందని ఎన్నో విజయాలు సాధించిందని వివరించారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం సీపీఐ 100 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం పెద్ద ఎత్తున ఉత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా చౌడారెడ్డి స్థూపం వద్ద నుంచి పోస్టాఫీస్ సెంటర్ మీదుగా ర్యాలీ నిర్వహిస్తామన్నారు. అనంతరం విక్కిరాలపేట రోడ్డులోని విజయ బాలాజీ కళ్యాణ మండపంలో శతాబ్ది ఉత్సవాల సభ నిర్వహిస్తామన్నారు. ఆల్ ఇండియా కిసాన్ సభ జాతీయ అధ్యక్షుడు రావుల వెంకయ్య, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్‌బాబు, నాయకులు షేక్ హుస్సేన్, ఉప్పుటూరి మాధవరావు, ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి వై ఆనందమోహన్ తదితరులు పాల్గొన్నారు.


హనుమంతునిపాడులో ఆర్‌సీఎం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు


చిమట చర్చిలో ప్రార్థనలు చేస్తున్న మహిళలు


ప్రార్థనల్లో పాల్గొన్న క్రైస్తవులు


కనిగిరి దుర్గం చర్చి ప్రార్థనల్లో పాల్గొన్న క్రైస్తవులు

సర్వమానవాళి రక్షణకే క్రీస్తు జననం

● ఘనంగా క్రిస్మస్ వేడుకలు


సీఎస్‌పురంలో పాస్టర్‌తో కలిసి కేక్ కట్ చేస్తున్న దద్దాల నారాయణ


టంగుటూరులో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు

పామూరు: క్రిస్మస్ పర్వదినాన్ని మండలంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక సీఎస్‌పురం రోడ్డులోని తెలుగు బాప్టిస్ట్ చర్చిలో కేక్ కట్ చేసి దైవ సందేశాన్ని అందించారు. కందుకూరు రోడ్డులోని సీయోను ప్రార్థనామందిరం, నెల్లూరు రోడ్డు, అంకాలమ్మవీధి, మోపాడు, మోట్రావులపాడు, వగ్గంపల్లి, గుమ్మనంపాడు, కంబాలదిన్నె ట్రినిటీ బాప్టిస్టు చర్చితో పాటు పలు చర్చిల్లో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంఘకాపరులకు దైవ సందేశాన్ని అందించారు.

హనుమంతునిపాడు: మండలంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహిచంచారు. స్థానిక ఆర్‌సీఎం చర్చి, తిమ్మారెడ్డిపల్లి, బాప్టిస్టు చర్చి, కూటాగుండ్ల, హాజీపురం, వేములపాడు, ముప్పళ్లపాడు, దాసళ్లపల్లి గ్రామాల్లోని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చర్చి పాస్టర్లు దైవ సందేశం అందించారు. రోగుల కోసం ప్రత్యేకంగా ప్రార్థనలు నర్వహించారు. కార్యక్రమంలో పాస్టర్లు జ్ఞాన్‌ప్రకాశ్, కట్టా రితేజ, ఎస్ ప్రకాశరావు పాల్గొన్నారు.

కనిగిరి రూరల్(హనుమంతునిపాడు): క్రిస్మస్ వేడుకలను కనిగిరిలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని బాప్టిస్టు చర్చిలో ప్రత్యేక ప్రార్థనలుచ ఏశారు. తొలుత ఆలపించిన గీతాలు అందరినీ అలరించాయి. పాస్టర్ భాస్కరరావు వాక్యోపదేశం చేశారు. మండలంలోని బాప్టిస్టు, ఆర్‌సీఎం, లూథరన్, హోసన్న మందిరం చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. క్రైస్తవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పొన్నలూరు: మండలంలో అన్ని గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. చర్చిలను విద్యుత్ దీపాలతో అలంకరించి స్టార్స్ ఏర్పాటు చేసి గ్రామాల్లో సందడి వాతావరణాన్ని కల్పించారు. పొన్నలూరులో యువకులు, చిన్నారులు క్రిస్మస్ తాత వేషధారణలో గ్రామాల్లోని ప్రధాన వీధుల్లో తిరిగి క్రీస్తు పాటలు ఆలపిస్తూ ప్రజలకు క్రిస్మస్ విశిష్టతను తెలియజేశారు. స్థానిక తెలుగు బాప్టిస్ చర్చిలో రెవరెండ్ పాస్టర్ చుండి ప్రభాకర్ క్రిస్మస్ సందేశాన్ని అందిస్తూ సర్వమానవాళి రక్షణ కోసమే ఏసు క్రీస్తు ఈ లోకంలో జన్మించాడన్నారు. అనంతరం చర్చి యూత్ ఆధ్వర్యంలో చిన్నారులు ప్రదర్శించిన ఏసు పుట్టుక నాటిక, పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

సీఎస్‌పురం(పామూరు): క్రీస్తుమార్గం అనుసరణీయమని వైఎస్సార్ సీపీ కనిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణయాదవ్, పాస్టర్ రెవరెండ్ నేరెల్ల జగన్ అన్నారు. మండలంలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి దద్దాల సీఎస్‌పురంతో పాటు మండలంలోని నల్లమడుగుల చర్చిలో పాస్టర్లతో కలిసి కేక్ కోసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతి, సహనం, సమాజసేవ మొదలైన గుణాలను ప్రతి ఒక్కరూ కలిగి ఉండి శాంతియుత జీవితం గడపాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మేకల శ్రీనివాసులు, గుంటక తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, పాలుగుళ్ల మల్లికార్జున, పార్టీ అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య, ముత్యాల నారాయణరెడ్డి, దుగ్గిరెడ్డి జయరెడ్డి, సిద్దు రమణారెడ్డి, వెంకటరెడ్డి, చోడ రవిచంద్రారెడ్డి, బొట్లా చిరంజీవి, పులిమి ఆదినారాయణ, మేకల బాలు, బసివి చంద్రోశేఖర్, సీహెచ్ రాధాకృష్ణారెడ్డి, ఇర్ల బాలయ్య, వై ప్రవీణ్, బి రమణయ్య, పులి మాల్యాద్రి, ఆంజనేయులు, బక్క భాగ్యరాజ్, దేవదనం, జోసఫ్, బాబు, ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మర్రిపూడి: మండలంలో క్రిస్మస్ పండుగను ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే చర్చిలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలుచేశారు. మహిళలు అధిక సంఖ్యలో ప్రార్థనల్లో పాల్గొన్నారు. చర్చిల్లో ప్రత్యేక గీతాలు ఆలపించారు. పాస్టర్లు దైవ సందేశం అందించారు. క్రీస్తు జననంపై చిన్నారుల వేషధారణలు అలరించాయి. పేదలకుఉచితంగా దుస్తులు పంపిణీ చేశారు. చర్చిలను విద్యుత్ దీపాలతో అలంకరించారు.

కొండపి: మండలంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్‌ను పురస్కరించుకొని ప్రార్థనా మందిరాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. క్రిస్మస్ ట్రీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రార్థనా మందిరాల్లో క్రిస్మస్ సందర్భంగా ప్రేమ విందు ఏర్పాటు చేసుకున్నారు. క్రీస్తు పుట్టుక వివరిస్తూ నాటికలు ప్రదర్శించారు. ప్రత్యేక గీతాలు ఆలపించారు. దైవ సేవకులు మైఖేల్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఆరాధన, గీతాలను ఆలపించి క్రీస్తు పుట్టుకను గురించి ప్రత్యేక వర్తమానాలను అందించారు.

కందుకూరు: క్రిస్మస్ వేడుకలను క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చర్చిల్లో జరిగిన క్రిస్మస్ ప్రార్థనలకు పెద్ద ఎత్తున క్రైస్తవ సోదరులు హాజరైయ్యారు. క్రీస్తు జన్మదినానికి సూచిక చర్చిల్లో కేక్‌లు కట్ చేసి ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. పట్టణంలోని బాప్టిస్టు టౌన్ చర్చి, సంతోష్‌నగర్‌లోని విలియంకేరీ తెలుగు బాప్టిస్టు టౌన్ చర్చి, కోవూరు రోడ్డు, కనిగిరి రోడ్డు, ఆదియేంద్ర కాలనీ, బృందావనం, రెవెన్యూ కాలనీ తదితర ప్రాంతాల్లో చర్చిల్లో పెద్ద ఎత్తున వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా విలియం కేరీ తెలుగు బాప్టిస్టు టౌన్ చర్చి పాస్టర్ ప్రతాప్ క్రిస్మస్ సందేశాన్ని ఇచ్చారు. ప్రపంచ మానవాళిలో పాపులను రక్షించి సన్మార్గంలో నడిపించడానికి ఏసుక్రీస్తు ఈ లోకంలో జన్మించాడన్నారు.

ఉలవపాడు: లోక రక్షకుడు క్రీస్తు జన్మదినం చారిత్రాత్మక పుణ్యదినం అని శాంతి సందేశకులు పిలుపునిచ్చారు. క్రీస్తు మార్గం అందరికి అనుసరణీయమన్నారు. ప్రజల పట్ల ప్రేమ, దయ కరుణ కలిగి ఉండాలన్నారు. శాంతి మార్గంలో నడవాలని సూచించారు. మండల పరిధిలోని అన్ని చర్చిలలో క్రిస్మస్ పండుగ ను ఉత్సాహంగా జరుపుకున్నారు.

సింగరాయకొండ: మండలంలోని క్రిస్మస్ పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల చర్చిల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేసి సంబరాలు జరుపుకున్నారు. స్థానిక బాలయోగినగర్ లోని పెనియేల్ మిషన్ చర్చిలో పాస్టర్ మిడసల అశోక్, పాస్టర్ దేవమణిలు ఏసుక్రీస్తును స్తుతించి 35 మంది పేదలకు చీరలు పంపిణీ చేసి 150 మందికి అన్నదానం చేశారు.


నేలపాటిపల్లి చర్చిలో కేక్ కట్ చేస్తున్న కమిటీ సభ్యులు


పొన్నలూరులో క్రిస్మస్ సందేశమిస్తున్న పాస్టర్ ప్రభాకర్


కందుకూరు: దైవసందేశం ఇస్తున్న పాస్టర్ ఆంథోని


కనిగిరి దుర్గం బాప్టిస్టు చర్చిలో వాక్యోపదేశం

పీసీపల్లి: మండలంలోని అన్ని గ్రామాల్ల క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చర్చిల్లో ప్రార్థనలు చేశారు.

కందుకూరు రూరల్: మండలంలోని కొండముడుసుపాలెం, మాచవరం, పాలూరు, మదన గోపాలపురం గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలు ఘన,గా నిర్వహించారు. పాస్టర్ జవా అంథోని మాట్లాడుతూ ఏసుక్రీస్తు పుట్టుకే మానవాళికి గొప్ప శుభవార్తన్నారు. ఏసు శిలువలో కార్చిన రక్తం ద్వారా పాప విమోచన, ఏసు రక్తం ప్రతి పాపం నుంచి మనలను పవిత్రులుగా చేస్తుందని తెలిపారు.

టంగుటూరు: మండలంలో క్రిస్మస్ పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. న్యూ లైఫ్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పాస్టర్లు దైవ సందేశం అందించారు. న్యూలైఫ్ హోలీ మినిస్ట్రీస్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. న్యూలైఫ్ దైవ సేవకురాలు అమృత సుదర్శన్, సామ్యేల్ సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


కందుకూరులో క్రిస్మస్ సందేశాన్ని ఇస్తున్న పాస్టర్


పామూరు: దైవసందేశాన్ని వివరిస్తున్న పాస్టర్


ఉమ్మనపల్లి లూథరన్ చర్చిలో దైవ సందేశం


ఉలవపాడులో క్రిస్మస్ సంబరాలు


కొండపి షాలేము ప్రార్థనా మందిరంలో ప్రార్థనలు


బాలయోగినగర్ చర్చిలో ప్రార్థనలు చేస్తున్న పాస్టర్ అశోక్

ఘనంగా వాజ్‌పేయి జయంతి వేడుకలు

పామూరు: భారతరత్న, భారతదేశ మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి వేడుకలను స్థానిక బీజేపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బీజేపీ కనిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి కొండిశెట్టి వెంకట రమణయ్య పలువురు వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గొప్ప పాలనాదక్షత ఉన్న వ్యక్తి వాజ్‌పేయి అన్నారు. ఆర్థిక సంస్కణలతో దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసిన మహోన్నత వ్యక్తి వాజ్‌పేయి అని కొనియాడారు. బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కొప్పరపు వెంకట సుబ్బారావు పాల్గొన్నారు.

కందుకూరు: భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి శతజయంతిని పురస్కరించుకుని స్థానిక బీజేపీ కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు. దేశానికి సరికొత్త దశ, దిశను అందించిన మహోన్నత వ్యక్తి వాజ్‌పేయి అని, ప్రధాని పదవికి వన్నె తెచ్చిన నిష్కలంక నేత అని కొనియాడారు. ఆయన ఆశయాలను నేటి నాయకులు కొనసాగించాలని, వాజ్‌పేయిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యాక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జొన్నాదుల రాఘవయ్య, నియోజకవర్గ సమన్వయకర్త ఘట్టమనేని హరిబాబు, సహ సమన్వయకర్త జొన్నాదుల సురేష్, పట్టణశాఖ అధ్యక్షుడు మన్నేపల్లి వరప్రసాదరావు, జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడు జగన్నాథం వైకుంఠం, పట్టణశాఖ ప్రధాన కార్యదర్శి చుండి మురళీధర్, కోశాధికారి చిన్ని పాండురంగయ్య, సీనియర్ నాయకులు ముప్వల భూషయ్య, తుమ్మపూడి శివ, మహేశ్వరరావు, నల్లమోతుల నాగరాజకుమారి పాల్గొన్నారు.


పామూరులో జేపేయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు


కందుకూరులో వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులు

దద్దాల నివాళి

హనుమంతునిపాడు: మండల పరిధి వాలిచర్ల ఎస్సీ కాలనీ, గ్రామంలో అనారోగ్యంతో మరణించిన కత్తి లలితమ్మ, ఇల్లూరి రంగయ్య మృతదేహాలకు వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ నివాళులర్పించారు. పార్టీ కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు వేశపోగు గురుప్రాసాదు, గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, బి.శ్రీను, కాస్తాల బాలాజీ, ర్పంచ్ కత్తి మరియబాబు పాల్గొన్నారు.


లలితమ్మ మృతదేహానికి నివాళులర్పిస్తున్న దద్దాల

పీసీపల్లి: మండలంలోని తలకొండపాడు గ్రామానికి చెందిన రాయల వెంకట నారాయణ బుధవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ గ్రామానికి చేరుకొని మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబానికి రూ.25 వేల ఆర్థికసాయం అందజేశారు. పార్టీ మండల కన్వీనర్ గోపవరపు బొర్రారెడ్డి, పోలు జయరాంరెడ్డి, భూమిరెడ్డి కొండారెడ్డి, నరసింహం, నెలకుర్తి బ్రహ్మయ్య, వెంకటేశ్వర్లు, మూల రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వివాదాస్పద స్థలాన్ని పరిశీలించిన ఆర్డీఓ

కొండపి: మండలంలోని పెట్లూరు గ్రామంలోని సర్వేనెంబర్ 450 లోని 4.40 సెంట్ల వివాదాస్పద స్థలాన్ని ఒంగోలు ఆర్డీఓ లక్ష్మీ ప్రసన్న పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ భూమికి సంబంధించి కోర్టు ఉత్తర్వుల మేరకు యధాస్థితి కొనసాగించమని ఉందని, సీఆర్పీసీ సెక్షన్ 145 అమలులో ఉందన్నారు. సదరు భూమిలోకి ఎవ్వరూ ప్రవేశించరాదన్నారు. ఈ ఉత్తర్వులు అతిక్రమిస్తే చట్టపర చరయలు తీసుకుంటామని బోర్డు ఏర్పాటు చేశారు. తహసీల్దార్ పి.మురళి, పామూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బీమానాయక్, ఏఎస్సై అంకారావు, సర్వేయర్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.


బోర్డు ఏర్పాటు చేస్తున్న ఆర్డీఓ, తహసీల్దార్

నూతన వధూవరులకు ఆశీర్వాదం


నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న మాజీ ఎమ్మెల్యే బుర్రా, చింతలచెరువు, నాయకులు


నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న దద్దాల, జెడ్పీటీసీలు, ఇతర నేతలు

పామూరు: సీఎస్‌పురం మండలం ఉప్పలపాడు గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు పాలుగుళ్ల మల్లికార్జునరెడ్డి, వెంకటలక్ష్మమ్మల కుమార్తె త్రివేణి వివాహం బుధవారం రాత్రి జరిగింది. నూతన వధూవరులను వైఎస్సార్ సీపీ కనిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ దద్దాల నారాయణయాదవ్, మాజీ ఎమ్మెల్యేలు బుర్రా మధుసూదన్‌యాదవ్, జంకె వెంకటరెడ్డి, రెడ్డి కార్పొరేషన్ మాజీ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి, పీడీసీసీబీ మాజీ చైర్మన్ ఎం ప్రసాద్‌రెడ్డి, కదిరి విద్యాసంస్థల డైరెక్టర్ కదిరి పార్థసారధిలు ఆశీర్వదించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మేకల శ్రీనివాసులు, గుంటక తిరుపతిరెడ్డి, కస్తూరిరెడ్డి, వైస్ ఎంపీపీలు దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, భూమిరెడ్డి ప్రభంజనా వెంకటరెడ్డి, గంగసాని హుసేన్‌రెడ్డి, ముత్యాల నారాయణరెడ్డి, అంబటి కొండారెడ్డి, కల్లూరి రామిరెడ్డి, చాంద్‌బాషా, భువనగిరి వెంకటయ్య, దుగ్గిరెడ్డి జయరెడ్డి, ముడుమాల నారాయణరెడ్డి, సిద్ధు రమణారెడ్డి, వెంకటరెడ్డి, చోడ రవిచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.